AUM SRI SAI RAM
Sri Sathya Sai Seva Organisations
Andhra Pradesh

సర్క్యులర్ సంఖ్య 22/SP/AP — తే12.08.2022ది

**సాయిసోదర సోదరీమణులకు సాయిరాం!**

## "శ్రీ సత్యసాయి దీక్షా" కార్యక్రమం

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 97వ జన్మదినోత్సవం నవంబర్ 23, 2022 సందర్భంగా మనం అందరం ఆగష్టు18, 2022 తేది నుండి నవంబర్ 22, 2022 తేది వరకు రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగం వారిచే ప్రతిపాదించబడిన 97 రోజుల 'శ్రీ సత్యసాయి దీక్షా' కార్యక్రమం చేపట్టి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులవుదాము. దీనిని భగవంతుడు ఇచ్చిన అవకాశంగా తీసుకొని అన్ని విభాగాల పురుషులు, మహిళలు, యూత్, బాలవికాస్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందరం కలిసి సాధనచేసుకొందాము.

### ఆత్మపరిశీలన (Self-Audit)

ఎన్నో జన్మల పుణ్యఫలంగా ఈ జన్మలో మనం భగవంతుని అవతార కార్యక్రమంలోపాల్గొనే అవకాశం పొందాము. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనిస్వామి చెప్పిన మార్గంలో మన జీవితాలను నడిపిస్తూ జన్మ సార్ధకం చేసుకొనటం మన అందరి కర్తవ్యం.

అందుకొరకు మనం క్రింద తెలిపిన **self-audit** చేసుకొంటూ సాధన కొనసాగిద్దాం.

"ప్రతి వ్యక్తిలో ఉన్నస్వామి యొక్క దివ్యత్వాన్ని గుర్తించి దర్శిస్తూ, ప్రతిరోజూ నా ప్రవర్తన మరియు దినచర్యలోని అంశాలను అందుకు అనుగుణంగా మలచుకొంటూ, స్వామి కోరుకొన్న విధంగా స్వీయ పరివర్తన కొరకు సరి అయిన మార్గంలో స్వామి చెప్పిన విధంగా కృషి చేస్తున్నానా?" అని మనల్ని మనం ప్రతిరోజూ ప్రశ్నించుకొంటూ తదనుగుణంగా జీవితాన్ని సరిదిద్దుకొంటూ మనం చేపట్టే దీక్షలను అర్ధవంతంగా చేసుకొందాము.

"దీక్ష" మొదలు పెట్టుటకు ముందు క్రింద ఇచ్చిన దీక్షా ప్రార్ధన చేసుకుని సంకల్ప పూర్వకంగా దీక్ష చేపడదాము:

"స్వామీ, అతి దుర్లభమైన మానవ జన్మ ఎత్తిన నేను,మానవాకారంలో వచ్చిన మాధవుడైన మీ అవతార కార్యక్రమంలోఎన్నో జన్మల పుణ్యఫలంగా భాగమై నన్ను నేను ఉద్ధరించుకొనుటకు గాను చేపట్టుతున్న ఈ దీక్షా కార్యక్రమంలోని ప్రతి అంశం భక్తిగా, శ్రద్ధగా మరియు నియమ నిష్టలతో ఆచరించేదుకు కావలిసిన శక్తి సామర్ధ్యాలను నాకు ప్రసాదించి మీ అనుగ్రహానికి పాత్రులమై జన్మ సార్ధకం చేసుకొనే విధంగా అనుగ్రహించవలసిందిగా భక్తి పూర్వకంగా ప్రార్ధిస్తున్నాను స్వామీ"

ప్రతి రోజూ నియమంగా చేయవలసిన దీక్షా కార్యక్రమ వివరములు దీనితో జత చేయబడినవి

సదా శ్రీసత్యసాయి భగవానుని సేవలో

(ఆర్. లక్ష్మణరావు)
రాష్ట్రఅధ్యక్షులు
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఆంధ్రప్రదేశ్.

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@ssssoindia.org
rlaxmanarao@rediffmail.com

# ప్రతి రోజు నియమంగా చేయవలసిన దీక్షాకార్యక్రమ వివరములు

- ఉదయం 5.15 గంటలకు21 సార్లుఓంకారం, సుప్రభాతం మరియు జ్యోతిధ్యానం
- నిత్య పూజలో భాగంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి అష్టోత్తరశతనామపూజ మరియు సాయి గాయత్రి జపం
- కనీసం30 నిమిషాలుసాయి సాహిత్య పఠనం.
- లిఖితనామ జపం
- ప్రతిరోజు రాత్రి 9 సార్లు "సమస్త లోకా: సుఖినోభవంతు" జపించడం
- వారానికి కనీసంఒక్కరోజు కుటుంబ సభ్యులతో భజన(వీలైతే ఎక్కువసార్లు)
- దీనజన సేవ
- రేడియో సాయిలో స్వామివారి దివ్య ఉపన్యాసం వినుట

వ్యక్తిగత పరివర్తన కొరకు పాటించవలసినవి:

1) ప్రతి వ్యక్తితో ప్రేమగా మృదువుగా మాట్లాడటం. ఎట్టి పరిస్థితులలో ఉద్రేకానికి/కోపానికి లోనుకాకుండుట. ఇది మనసా, వాచా,కర్మణా ఆచరించటం
2) ఇతరులు గురించి వారి పరోక్షంలో మాట్లాడకుండటం, ముఖ్యంగా చెడుగా మాట్లాడకుండుట.
3) కోరికలమీద అదుపు పాటించటం

స్తోత్ర పారాయణలు:

| | |
|---|---|
| ఆదివారం | ఆదిత్యహృదయం |
| సోమవారం | నమకం-చమకం లేక శివాష్టకం గానీ లింగాష్టకం లేక శివోపాసన మంత్ర పఠనం |
| మంగళవారం | హనుమాన్ చాలీసా మరియు సుబ్రహ్మణ్యస్వామి వారి అష్టోత్తరం |
| బుధవారం | 108 సార్లు గాయత్రి జపం (వేదగాయత్రి) |
| గురువారం | శ్రీ సత్యసాయి సహస్రనామ పారాయణ |
| శుక్రవారం | లలితాసహస్రనామ పారాయణ |
| శనివారం | విష్ణుసహస్రనామపారాయణ/శ్రీవేంకటేశ్వర అష్టోత్తరం |

సత్సంగాలు:

స్వామి మనమీద అపార ప్రేమతో స్వయంగా రచించి మనకు ప్రసాదించిన "15వాహినీలు" గురించి సత్సంగాలు ఏర్పాటు చేసుకొనుట.

ప్రతిరోజు రాత్రి నిదురించే ముందు: ఆ రోజు ఉదయం నుంచి మనకు ఇచ్చిన దీక్షా సాధనలో ఏవైనా పొరపాట్లు జరిగియుంటే స్వామికి నివేదించుకొని అవి మరలా జరగకుండా ఉండేలా శక్తిని ప్రసాదించమని స్వామిని ప్రార్థించి స్వామివారిని రేడియో సాయి/వాట్సాప్ వీడియో ద్వారా దర్శించుకొని స్మరించుకొందాం

---జై సాయిరాం----